తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, జూన్ 23, 2025 | సంపుటి-1 సంచిక-193 పేజీలు-8

The Largest Readers Local Digital Daily

# విత్తనాలు, ఎరువుల కొరత లేదు

## నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు

- అనుకూలంగా మారిన వాతావరణం
- అర్హులందరికీ రైతు భరోసా డబ్బులు
- 2,54,504 మంది రైతులకు ఖాతాల్లో జమ
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- రైతుగా మారి అరక పట్టిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2



## సిరి ఫోకస్

# మాఫియా చెరలో ఎక్సైజ్ యంత్రాంగం

## ఏరులై పారుతున్న మద్యం



- కాసుల వేటలో వ్యాపారులు.. మామూళ్ళ కోటాలో అధికారులు
- అమ్మకాలకు వేళాపాల లేదు..
- మాఫియా చెప్పేదే చట్టం..
- తెల్లవారుతూనే మద్యం విక్రయాలు
- కౌంటర్ వద్దనే తాగేస్తున్న మందుబాబులు
- నిబంధనలను తుంగలో తొక్కిన సిండికేట్ మాఫియా
- మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు
- సిరి పత్రిక వెల్లడించినా ఉన్నతాధికారుల మౌనం

వివరాలు 3లో

మద్యం మాఫియా చెరలో ఎక్సైజ్ అధికారులు బందీలయ్యారు..వారు గీసిన గీత దాటలేని స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు... నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిసినా ఆవైపు కన్నెత్తి చూడరు... ఫిర్యాదులు వస్తే పట్టింపు లేదు.. సిండి కేటుగాళ్ళకు రక్షణగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తూ ప్రతీనెలా మామూళ్ళతో జేబులు నింపుకుంటున్నారు.. తెల్లవారు జాము నుండి అర్ధరాత్రి వరకు యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు.. మద్యం మాఫియా కనుసన్నల్లో అధికారగణం పనిచేస్తోందనే విమర్శలున్నాయి. సిరి దినపత్రిక ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా... తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు... సాక్షాత్తు జిల్లా మంత్రి, కలెక్టర్, ఎస్పీ, జిల్లా న్యాయమూర్తి కొలువుండే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మద్యం మాఫియా చెలరేగిపోతున్నారు... అయినా ఎక్సైజ్ అధికారులకు చీమకుట్టినట్లు కావడం లేదు... సర్కారు ఇచ్చే జీతం కంటే మాఫియా ఇచ్చే మామూళ్ళ కోటానే ముందుగా అందుతుండడంతో చెవులు మూసుకుంటున్నారు... సంగారెడ్డి లో ఉన్న పలు వైన్స్ షాపుల వద్ద నిత్యం జరుగుతున్న అక్రమ దందాపై "సిరి ఫోకస్"...

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)





4

# వాడిపోతున్న ఆశలు

- వర్షం రాక మొలక దశలోనే వాడుతున్న పత్తి మొలకలు
- మళ్లీ విత్తాలంటే రైతులపై పెనుభారం
- ఆర్థికంగా నష్టపోతున్న రైతన్నలు

ఈ సారి ముందుగా రుతుపవనాలు వచ్చేశాయని రైతులు సంతోషించారు. ఈసారి రైతులు పత్తి సాగుకు మొగ్గు చూపారు. వరుణుడి జాడ లేక పోగా అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతవుతున్న వర్షం మాత్రం కొరవడం లేదు. దీంతో రూ. వేలు వేచించి భూమి సిద్ధం చేయడంతో పాటు విత్తనాలు నాటిన రైతులు ఇప్పుడేం చేయాలో పాలుపోక ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తిన మండే ఎండలతో అవి వాడిపోతున్నాయి.

- ఝరాసంగం,(సిరి న్యూస్)

# కదిలిన యంత్రాంగం

## భగీరథ నీరు వృథా సిరి కథనానికి స్పందన

హత్నూర, జూన్ 22 (సిరి న్యూస్) : హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి గుడి ముందు సమీపంలో ఎరుకలి బస్తి దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృథా పోతుండటంతో ఆదివారం సిరి దిన పత్రికలో భగీరథ నీరు వృథా అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన వాటర్ లైన్ మెన్ సూపర్వైజర్ సిబ్బంది, దౌల్తాబాద్ పారిశుద్ధ్య సిబ్బంది పరిశీలించి పైప్ లైన్ లీకేజ్ ని గుర్తించి మరమ్మత్తులు చేశారు. లీకేజీకి కారణం టెలిఫోన్ లైన్ వాళ్లు కేబుల్ కోసం జెసిబి ద్వారా తవ్వడమే అన్నారు. లోటస్ చాక్లెట్ పరిశ్రమ పక్కన ఉన్న లైన్ నర్సాపూర్ కి సంబంధించినదని ఆ లైన్ పెద్ద లైనుగా గుర్తించారు.








# విత్తనాలు, ఎరువుల కొరత లేదు

- నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు
- అనుకూలంగా మారిన వాతావరణం
- అర్హులందరికీ రైతు భరోసా డబ్బులు
- 2,54,504 మంది రైతులకు ఖాతాల్లో జమ
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- రైతుగా మారి అరక పట్టిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్, జూన్ 22 (సిరి న్యూస్):** రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పొలం బాట పట్టారు. నిత్యం బిజీగా ఉంటూ ఆదివారాలు సెలవు రోజులను చూడకుండా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిని పరిశీలిస్తూ జిల్లాలో సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండా మిట్టల్ సంబంధించి పత్తి పంటను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా మిట్టల్ బాగున్నావా మీకు ఎంత పొలం ఉన్నది.. మీరూ పత్తి పంటను ఎప్పుడు వేశారు. విత్తనాలు ఎక్కడ కొన్నారు, ప్రస్తుతం ఎలాగ ఉన్నది పత్తిలో చీడపీడలు నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్. ప్రస్తుత వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులు ప్రభావం తెలియజేస్తూ అరక పట్టి. పొలం దున్నేరు. స్వయంగా కలెక్టరే వచ్చి పత్తి పంట సాగు వివరాలు తెలుసుకోవడంతో మిట్టల్ రైతు ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లాలో సరిపడ విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు భరోసా కింద ఆదివారం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ సాగు అవసరాలకు ఈ నిధులు రైతులకు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం, జూన్ 22 (సిరిన్యూస్) :** ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆదివారం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్, ప్రాథమిక గది, ఫార్మసీ, పేషెంట్ వార్డులను,పరిశీలించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని, వైద్య సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి శాతం ఎక్కువగా ఉండేలా వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా జిల్లా కేంద్రంలోని డి ఎం హౌస్ ఓ, కలెక్టరేట్లో అనుసంధానం చేసి ఆస్పత్రిల పనితీరును పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, సిహెచ్ ఓ, సుదర్శన్, సిబ్బంది హసీనా తదితరులున్నారు.



# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- మెరుగైన సౌకర్యాలతో కస్తూర్బా గాంధీ విద్యాలయాలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం, జూన్ 22 (సిరిన్యూస్):** విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆదివారం అల్లాదుర్గంలోని ఎస్సీ బాలుర హాస్టల్, కేజీబీవీ వసతి గృహంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం బాలుర ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేశారు. వసతి గృహం లోని నిత్యవసర సరుకుల స్టోర్ రూమ్ ను, వంటగది, తరగతి గదులు, మరుగుదొడ్ల ను పరిశీలించారు. సందర్భంగా హాస్టల్లో ఎలాంటి సదుపాయాలు అందుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పిస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనాన్ని అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. హాస్టల్లో ఎలాంటి సమస్యలు మరమ్మత్తులు ఉన్నాయని వార్డెన్, విద్యార్థులను, అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ కిషోర్ జోషి, విద్యార్థులు పాల్గొన్నారు.






# మాఫియా చెరలో ఎక్సైజ్ యంత్రాంగం

## ఏరులై పారుతున్న మద్యం

- కాసుల వేటలో వ్యాపారులు.. మామూళ్ళ కోటాలో అధికారులు
- అమ్మకాలకు వేళాపాల లేదు..
- మాఫియా చెప్పేదే చట్టం..
- తెల్లవారుతూనే మద్యం విక్రయాలు
- కౌంటర్ వద్దనే తాగేస్తున్న మందుబాబులు
- నిబంధనలను తుంగలో తొక్కిన సిండికేట్ మాఫియా
- మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు
- సిరి పత్రిక వెల్లడించినా ఉన్నతాధికారుల మౌనం

మద్యం మాఫియా చెరలో ఎక్సైజ్ అధికారులు బందీలయ్యారు..వారు గీసిన గీత దాటలేని స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు... నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిసినా ఆవైపు కన్నెత్తి చూడరు... ఫిర్యాదులు వస్తే పట్టింపులేదు.. సిండి కేటుగాళ్ళకు రక్షణగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తూ ప్రతీ నెలా మామూళ్ళతో జేబులు నింపుకుంటున్నారు.. తెల్లవారు జాము నుండి అర్ధరాత్రి వరకు యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు.. మద్యం మాఫియా కనుసన్నల్లో అధికారగణం పనిచేస్తోందనే విమర్శలున్నాయి. సిరి దినపత్రిక ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా... తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు... సాక్షాత్తు జిల్లా మంత్రి, కలెక్టర్, ఎస్పీ, జిల్లా న్యాయమూర్తి కొలువుండే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మద్యం మాఫియా చెలరేగిపోతున్నారు... అయినా ఎక్సైజ్ అధికారులకు చీమకుట్టినట్లు కావడం లేదు... సర్కారు ఇచ్చే జీతం కంటే మాఫియా ఇచ్చే మామూళ్ళ కోటానే ముందుగా అందుతుండడంతో చెవులు మూసుకుంటున్నారు... సంగారెడ్డి లో ఉన్న పలు వైన్స్ షాపుల వద్ద నిత్యం జరుగుతున్న అక్రమ దందాపై "సిరి ఫోకస్"...

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)



సంగారెడ్డిలో పలు వైన్ షాపుల వద్ద.. మద్యం విక్రయాలకు వేళాపాళా లేకుండా పోయింది. ఉదయం లేచింది మొదలు అర్ధరాత్రి... తెల్లవారుజాము వరకు ఎనీటైం యథేచ్ఛగా మద్యం దొరుకుతోంది. తాగి ఊగే మందుబాబులకు ప్రధాన వీధుల్లో ఉన్న వైన్ షాపులు, అడ్డాగా మారుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటలకే లిక్కర్ అమ్ముతున్నారు. వాస్తవంగా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం షాపులకు అనుమతి ఉంది. కానీ చాలా చోట్ల రెండు గంటల ముందే తెరవడం..అర్ధరాత్రి దాటాక మూసివేయడం చేస్తున్నారు. నిబంధనలు పాటించని, షాపులపై కొరడా ఝుళిపించాల్సిన వారికే అండగా నిలబడుతున్నారనే పలు ఆరోపణలు ఉన్నాయి. శుక్రవారం, శని, ఆదివారం సిరి పాత్రికేయ బృందం క్షేత్రస్థాయిలో వైన్ షాపులు, బార్ల వద్ద పరిస్థితులను పరిశీలించగా ఈ విషయాలు వెల్లడయ్యాయి. మద్యం షాపులు మూసివేసిన తర్వాత కూడా వేలాపాళ లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. వైన్ షాపు పక్కన ఒక చిన్న ఒక కిరాణా షాప్, లేదా పాన్ షాప్, లేదా వైన్ షాప్ ల ఒక భాగం తెరిచి ఉంటుంది.. కానీ ఆ షాపులో మద్యానికి సంబంధించి వైన్స్ షాపుల్లో లభించని అన్ని బ్రాండ్లు ఇక్కడ విక్రయిస్తారు. అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా మందుబాబులు ఎప్పుడు పడితే అప్పుడు ఇక్కడకు షాప్ల వచ్చి మద్యాన్ని తీసుకొని వెళుతున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు నిత్యకృత్యంగా మారాయి. అర్ధరాత్రి వరకు చిరు వ్యాపారులు షాపులు తెరిచి ఉంచితేనే చర్యలు తీసుకునే అధికారులు 24 గంటలు మద్యం అక్రమంగా అమ్ముతున్న చూసి చూడనట్టు పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఈ విధంగా ఉంటే, నియోజకవర్గ కేంద్రాలు గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అని ఆలోచించాల్సి వస్తోంది.

### మందుబాబులు ఆగడాలు.. ఇబ్బందుల్లో ప్రజలు

సంగారెడ్డి పట్టణంలో వేళాపాళా, లేకుండా తాగుతూ.. ఊగుతున్న మందుబాబులకు ప్రధాన వీధుల్లో ఉన్న మద్యం దుకాణాలు, బార్లు అడ్డాలుగా మారుతున్నాయి. ప్రధాన రహదారులు, సమీప కాలనీలు, మందుబాబుల ఆగడాలు శృతిమించుతుండడంతో మహిళలు, విద్యార్థినులు, పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆబ్కారీ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలను ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు, బార్లను ఉదయం 10 నుంచి అర్ధరాత్రి 12 వరకు మాత్రమే తెరిచి ఉంచాలి. అయితే పలు మద్యం దుకాణాలు ఉదయం 6 గంటలకు నెమ్మదిగా క్లీనింగ్ పేరుతో తెరుచుకోవడంతో పాటు రాత్రి 12 గంటల వరకు అమ్మకాలు జరుగుతున్నట్లు సిరి పత్రిక క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైంది.

### ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు..

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం కఠిన నిబంధనలు పెడుతుంటే అవి క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు కావడం లేదని తెలుస్తోంది. రాత్రి వేళల్లో మద్యం సేవించిన మందుబాబులు ఆ మద్యం మత్తులో రోడ్డుపై ద్విచక్ర వాహనాలతో రెచ్చిపోతూ ప్రమాదాలు, మృత్యువాతపడ్డ సందర్భాలు చాలా ఉన్నాయి. విచ్చలవిడి మద్యం అమ్మకాలతో అన్నివేళలా ఉదయం, సాయంత్రం మద్యం సేవించిన మందుబాబులు ఉద్యోగాలు చేయక, రోజువారి కూలీ పనికి వెళ్ళక ఇంటిని పోషించుకోలేక ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

### ఎక్సైజ్ అధికారుల చర్యలు ఉంటాయా ?

సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఎక్సైజ్ అధికారుల పనితీరు జిల్లా మద్యం సిండికేట్ వ్యక్తుల చేతుల్లో ఉందని, వారి ఉదాసీన వైఖరే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. నెలనెలా మామూళ్ల మత్తులో ఉండి వైన్ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం మద్యం షాపుల యజమానులు ఇష్టానురాజ్యంగా తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా చక్కదిద్దుకుంటున్నారు. కానీ అప్పుడప్పుడు మందుబాబుల ఆగడాలు శృతి మించినపుడు స్థానికులు ఫిర్యాదు ఇచ్చినపుడే ఆబ్కారీ, పోలీసుల విభాగాలు హడావుడి చేస్తున్నాయి. అరకొర జరిమానాలు విధించి చేతులు దులుపుకుంటున్నారు. వైన్ షాపుల పై ఫిర్యాదులు వచ్చినప్పుడు, తనిఖీలలో అక్రమాలు బయట పడినప్పుడు తూతూ మంత్రంగా హడావిడి చేస్తున్నారే తప్ప ఎక్కడా లైసెన్సులు రద్దు చేసిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. సమయపాలన, పార్కింగ్, పర్మిట్ రూముల నిబంధనలు పాటించని దుకాణాలు, మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.



# వాడిపోతున్న ఆశలు

- వర్షం రాక మొలక దశలోనే వాడుతున్న పత్తి మొలకలు
- మళ్లీ విత్తాలంటే రైతులపై పెనుభారం
- ఆర్థికంగా నష్టపోతున్న రైతన్నలు





**ఝరాసంగం, జూన్ 22 (సిరి న్యూస్):** ఈ సారి ముందుగా రుతుపవనాలు వచ్చేశాయని, సమృద్ధిగా వర్షాలు పురుస్తాయన్న సమాచారంతో రైతులు సంతోషించారు. ఇందులో భాగంగా ఝరాసంగం మండలంలో పలువురు రైతులు ఈసారి, పత్తి సాగుకు మొగ్గు చూపారు. త్వరగా పత్తి చేతికొస్తే ఆపై మొక్కజొన్న, జొన్న, శనగ సాగు బాగు చేయవచ్చని నిర్ణయం తీసుకున్నారు. గత నెల మూడు నాలుగో వర్షాల్లో అడపాడదపా వర్షాలు కురవడంతో పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనాలు నాటారు. కానీ తర్వాత వరుణుడి జాడ లేక పోగా అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతవుతున్న వర్షం మాత్రం కొరవడం లేదు. దీంతో రూ. వేలు వెచించి భూమి సిద్ధం చేయడంతో పాటు విత్తనాలు నాటిన రైతులు ఇప్పుడేం చేయాలో పాలుపోక ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తిన మండే ఎండలతో అవి వాడిపోతున్నాయి. దీంతో ప్రతిరోజు పొలానికి వెళ్లడం... వర్షం ఎప్పుడు కురుస్తుందని ఎదురు చూడడం... వడలిపోతున్న పత్తి మొక్కలను చూసి ఆవేదనగా ఇంటి ముఖం పడుతున్న రైతులు పలుచోట్ల కనిపిస్తున్నారు. ఒకవేళ మరో రెండు మూడు రోజుల్లో వర్షం కురవకపోతే మళ్లీ విత్తనాలు నాటాల్సిందేనని త్వ ద్వారా రూ. వేలల్లో నష్టం ఎదురవుతుందని ఆవేదన చెందుతున్నారు..

## ఆరికంగా తీవ్రంగా నష్టపోతున్న రైతులు

పత్తి విత్తనాల ధర కిలోకు రూ. 900 ఉంది ఒక ఎకరానికి సగటుగా రెండు నుంచి మూడు ప్యాకెట్లు విత్తనాలు అవసరం ఎరువులు, ట్రాక్టర్ ఖర్చు, బిత్తిరి కూలీల కూలీలు కలిపి ఒక ఎకరానికి రూ. 8, 000నుంచి రూ.10,000 వరకు ఖర్చు అవుతుంది అయితే మొలక వచ్చిన తర్వాత వర్షాలు పడకపోవడంతో ఈ మొత్తంమంతా వృధా అవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నేలల్లో తేమ లేకపోవడం :

వాతావరణ మార్పుల్లో భాగంగా ఈ ప్రాంతంలో సగటు గరిష్ట ఉష్ణోగ్రత 30, నుంచి 40 డిగ్రీల వరకు ఉండడంతో నేలలో తేమ పూర్తిగా నశించి మొలక దశకు లభించకపోతే రెండు నుంచి నాలుగు రోజుల్లో మొలక చనిపోతుంది వర్షాలు పడకపోవడం ఎలాంటి నీటి వసతులు లేకపోవడంతో రైతులు పత్తి మొలకలకు కోల్పోతున్నారు.



## మొలకలను చూసి ఆశపడ్డాం
## మాణిక్యం యాదవ్
## ప్యాలవరం కౌలు రైతు



ప్యాలవరం గ్రామనికి చెందిన మాణిక్యం యాదవ్ తన సొంత పొలం 10 ఎకరాలు అదే విధంగా కప్పాడ్ గ్రామంలో కౌలుకు 40 ఎకరాలు తీసుకొని పెద్ద ఆశలతో జూన్ మొదటి వారంలో పత్తి విత్తనాలను నాటినాను. విత్తనాలు నాటిన రెండు రోజుల వర్షంతో మొలక రావడంతో ఎంతో ఉత్సవంగా ఉన్నాము.ఆ తర్వాత వర్షం లేక మొలకలు ఒక్కొక్కటిగా ఎండిపోతున్నాయి.మావద్ద బోరులేదు మళ్లీ విత్తడానికి మా దగ్గర డబ్బు లేదు ఈసారి పంట వేయలేకపోతే మా కుటుంబం అప్పుల కింద నలిగిపోతుంది ప్రభుత్వమే ఆదుకోవాలి.

## ఎకరానికి 10 వేల ఖర్చు అయింది
## మంగలి ప్రభు
## జీర్లపల్లి గ్రామ రైతు



పత్తి విత్తడానికి విత్తనాలు ట్రాక్టర్ ఎరువులు అన్నీ కలిపి ఒక ఎకరానికి దాదాపు 10 వేలకు పైగా ఖర్చు అయింది. మొలక వచ్చిన రోజు ఎంత ఆనందించామో ఇప్పుడు వర్షం లేక మొలకలు ఎండిపోవడం చూస్తుంటే మనసు తట్టుకోలేకపోతుంది. ప్రభుత్వం మళ్ళీ విత్తనాలు నాటడానికి విత్తనాలపై సబ్సిడీ ఇవ్వాలి.

# నర్సాపూర్ అటవీ ప్రాంతంలో శిశువు లభ్యం



- **4నెలల పసి బాలుడిని వదిలి వెళ్లిన వైన్యం**

**నర్సాపూర్, జూన్ 22 ( సిరి న్యూస్) :** రెండు నిమిషాలు చిన్నపిల్లలు కనిపించక పోతే తల్లిదండ్రులు చుట్టూ ప్రక్కల వారు కంగారు పడతారు అభం శుభం తెలియని నాలుగు నెలల పసిబాలుడుని నర్సాపూర్ అడవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. ఈ అమానవీయ ఘటన నర్సాపూర్ మండల కొండాపూర్ పరిధిలో వెలుగుచూసింది. అటవీ ప్రాంతంలో నాలుగు నెలల మగ శిశువుని వదిలి వెళ్లారువివరాల్లోకి వెళితే మెదక్ నుండి హైదరాబాద్‌కు కారులో వెళ్తున్న వాహనదారులు కొండాపూర్ అడవి ప్రాంతంలో ఆగి మూత్ర విసర్జన చేయడానికి రోడ్డు పక్కకు వెళ్లడం జరిగింది. అక్కడ సమీపంలో నుండి శిశువు ఏడుపులు వినిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా ఓ మగ శిశువు కనిపించడంతో వెంటనే వారు 100కు కాల్ చేసి సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకొని శిశువుని తీసుకొని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు శిశువు ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు తెలుసుకున్నారు అనంతరం పోలీసులు ఐసీడీఎస్ సిబ్బందికి శిశువును అప్పగించారు. దర్యాప్తు చేసి పసి బాలుని ఎవరు వదిలి వెళ్లారు విషయాన్ని తెలుసుకుంటామని ఎస్ ఐ లింగం తెలిపారు. మానవత్వం మంటగలిసే ఈ సంఘటనను చూసి పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# దండాలు దండాలు దయగల తల్లి

- **నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు**



**కౌడిపల్లి, జూన్ 22 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో ప్రసిద్దిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివాసిరులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివసత్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు సకల సౌకర్యాలను కల్పించారు. జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు..

# సామూహిక కుంకుమార్చన



**నారాయణఖేడ్, జూన్ 22 (సిరీ న్యూస్) :** ప్రతిఒక్కరూ భగవంతుని ప్రార్థిస్తూ ఆరాధన చేయాలని ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించాలని నిజాన్ని నిర్భయంగా మాట్లాడినప్పుడే మోక్షం లభిస్తుందనీ అదే విధంగా ప్రతి ఒక్కరూ భగవద్గీతను ఆచరిస్తూ తమ జీవితాలను సుఖమయం చేసుకోవాలని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ తెలిపారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిరంలో దశమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ భగవద్గీత మానవాళికి దిక్సూచి లాంటిదన్నారు. గీతలోని ప్రతి అంశం మానవుని నిత్య జీవితంలో ఉపయోగపడేవే అని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని అందువల్ల వాటిని అధిగమించడానికి ఆధ్యాత్మిక చింతనను పెంపొందింప చేసుకోవాలన్నారు. భగవంతుడు అన్ని రూపాల్లో ఉంటాడని అందువల్ల మంచి పని ఏది చేసినా భగవత్ కార్యమే అవుతుందన్నారు. మనిషికి ఎంత కష్టం వచ్చినా ధర్మాన్ని వీడకూడదని నిజమే మాట్లాడాలని ఆయన అన్నారు. చెడు పనులు చేయకుండా చెడు మాటలు వినకుండా చెడును చూడకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అభిషేకం అలంకరణ ఆరతి తదితర కార్యక్రమాలతో పాటు సామూహిక కుంకుమార్చనలు హోమం జపం ప్రసాదాల సమర్పణ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు మోహన్ జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, రాధాస్వామి సత్సంగ్ భక్తుడు రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా పిట్లం,కు చెందిన కృష్ణమూర్తి బృందం సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఉపాధ్యాయులు శివరాంపల్లి విజయ్ కుమార్ భారతి దంపతులు మహాప్రసాదాన్ని అందించారు.

# చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం

**శివంపేట్, జూన్ 22 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2011-2012 వ సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న మిత్రులందరు కలిసి పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన వడ్ల మాధవి ని హైదరాబాద్, మియాపూర్ ప్రాంతానికి చెందిన వడ్ల యాదగిరి తో 2013 లో వివాహం జరిగింది. వారికి సంతానం ఇద్దరు ఆడ పిల్లలు వీరి అనోన్య దాంపత్య జీవితం చాలా సాఫీ గా కొనసాగుతున్న క్రమంలో విధి వక్రీకరించి వివిధ కారణాల వల్ల యాదగిరి మరణించారు, ఆపటినుండి మాధవి, ఇద్దరు పిల్లలు జీవనం కొనసాగటానికి చాలా ఇబ్బంది కర సమస్యలు ఎదురుకొన్నది, ఇద్దరు పిల్లలను తీస్కొని పుట్టింటికి పెద్దగొట్టిముక్ల గ్రామానికి తిరిగి వచ్చి కూలీ, నాలి పనులు చేస్తూ పిల్లల ను చదివిస్తూ జీవితం దుర్భరమైన పరిస్థితి లలో ఎదురుకొంటున్న తరుణం లో నా చిన్న నాటి మిత్రులు నా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని, విశాల హృదయంతో ఆలోచించి రూ:40000/-అక్షరాల నలభై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు, నా మిత్రులు చేసిన సహాయం నేను, నా పిల్లలు జీవితం లో మర్చిపోము, ఈ కార్యక్రమం లో చిన్న నాటి మిత్రులు, కుంట నగేష్, ఏనుగు ఎల్లారెడ్డి, తాటి సాయికిరణ్,కుమ్మరి నాగరాజు,గుండ లక్ష్మణ్, కుమ్మరి ఆంజనేయులు, కుక్కల శ్రీకాంత్, కుమ్మరి అనిల్, మన్నే ప్రశాంత్, గుండ రమేష్, గుండ శ్రీకాంత్,గోరకంటి స్వామి,మన్మధరెడ్డి, జిట్టా శ్రీకాంత్ పోతగాళ్ళ నరేష్, నీరుడి శ్రీకాంత్, చెంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మను దర్శించుకున్న చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి, జూన్ 22 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఆదివారం మెదక్ జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ విగ్నేష్,లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, పంచామృతాభిషేకం, తదితర కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మహిమగల తల్లి శ్రీ నల్లపోచమ్మ అని అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరిట రాజకీయం తగదు

- **బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యాదగిరి**

**చేగుంట, జూన్ 22 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తుందని, స్థానిక ఎమ్మెల్యేను పక్కన పెట్టి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం ప్రజాస్వామ్యాన్ని అవహాసం చేయడమేనని చేగుంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి ద్వజమెత్తారు. ఈ కార్యక్రమం . మాజి టెలికామ్ బోర్డు మెంబర్ సోమ సత్యనారాయణ. వరలక్ష్మీనారాయణ. జర్నల్ సింగ్. పొట్టి బాబు. కామర ఆంజనేయులు. మురారి లక్ష్మణ్. సందుగు నరసింహులు. దుర్గి నరసింహులు. సురేష్ సింగ్. వల్ప అనిల్. గొల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు



# మాజీ సర్పంచ్ శ్రీనివాస్ విగ్రహావిష్కరణ



**నర్సాపూర్, జూన్ 22 (సిరి న్యూస్) :** నేటి ఆధునిక ప్రపంచంలో సంపాదన కోసం అక్రమ ఆస్తులను కాపాడుట కోసం వ్యాపారాల మనుగడ కోసం వారి సంపాదన కోసం నాయకుడిగా వెలుగుతున్న ఈ రోజులలో ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసే నాయకులు లేరు కానీ ఒక నాయకుడు మూడు మూడుసార్లు సర్పంచ్ గా చేసి ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసిన నాయకుడు జక్కపల్లి గ్రామస్తుడైన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు స్వర్గీయులు దుప్తల శ్రీనివాస్ తన భుజాలపై ఊరి బాధ్యత వేసుకొని, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కరించి, సుఖాలలో కంటే బాదలలో ముందుండే మనిషి నీతి నిజాయితీతో ప్రజల కోసం పని చేసిన నిస్వార్ధ నాయకుడు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి, అవసరమైన చోట సహాయం చేసి, ప్రతీ ఒకరి ప్రజల కష్ట సుకాలలో వెనకడుగు వేయకుండా సాయంగా నిలబడ్డాడు.నాయకుడు,మానవత్వం అనే మాటకి అర్థం చెప్పిన మహానుభావుడు దుప్తల శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ సోమవారం గ్రామంలో మాజీ మంత్రి హరీష్ రావు చేతులు మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు వివిధ నాయకులు పాల్గొంటారు

**ఆయన జీవితం.. ఓ నీతి పాఠం...**
**పదవి,పేరు కోసం కాదు... ప్రజల సంతోషం పొగరు కోసం కాదు... ప్రేమ కోసం..**

ఆయన మాటలు ఓ ప్రేమ సందేశం ఆయన నడక ప్రజల కోసం పరితపించే ప్రయాణం

అతడిలో నాయకత్వం మాటలలో కాదు... నడవడిలోను ఉంటుంది ఆయననే మన ఊరి ముద్దుబిడ్డతన సంపూర్ణ జీవితాన్ని జక్కపల్లి గ్రామ ప్రజల కోసమే అంకితం చేశారు. నాయకుడు, మానవత్వం అనే మాటకి అర్థం చెప్పిన మహానుభావుడు.మనుషుల్లో దేవుడిలా బ్రతికిన శ్రీనివాస్ నేడు ప్రత్యేక్షంగా మన మధ్య లేకపోయినా ఈ విగ్రహ రూపంలో ఎప్పుడూ మనతో ఉంటారు...నీ రూపం మా కళ్ళ ఎదుటనే ఉంది, నీ మాటలు మాకు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి.నీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉన్నది..

**రాజకీయ ప్రస్థానం**

రాజకీయంలో శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు అంటూ ఉండరు నాయకుడిగా ప్రజలకు ఎంతో సేవ చేశారు 2001లో శ్రీనివాస్ భార్య సర్పంచ్ గా చేసింది తర్వాత 2013 నుండి 2024 వరకు సర్పంచ్ గా చేశారు దాదాపు పదిహేను సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి గా ప్రజల కోసం పనిచేసిన వ్యక్తిగా ఉన్నారు

**కుటుంబ సభ్యులు, బంధువులు**

మధ్యలేకున్నా మా అందరి మనసులు నీ హృదయాన్ని పలకరించగలవని ఆశతో జీవిస్తున్నాం.మనం నడిచే ప్రతి అడుగులో... మన జక్కపల్లి గ్రామ ప్రజల గుండెల్లో, ప్రతి రేణువులో... నీ పేరే ఉంటుంది.నీ అడుగుజాడల్లోనే మేము నడుస్తాం. నీ త్యాగాలు, నీ ప్రేమ, నీ సేవా మార్గమే మా జీవన దారి మీ ఆశయమే మా జీవితం

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ స్టంట్లు



**నారాయణఖేడ్, జూన్ 22 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రేవంత్ ప్రభుత్వం ముందస్తు స్టంట్లు నిర్వహిస్తోందని రైతుబంధు పథకాన్ని అమలు చేసిందన్నారు. ఓట్ల కోసమే కొత్త స్టంట్ లు మొదలు పెట్టిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి, విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల కొరకే ప్రజలను మభ్యపెట్టి, మాయ చేసేందుకే రైతుబంధు, ఇందిరమ్మ ఇల్ల భూమి పూజ కార్యక్రమాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు జరగగానే ఈ పథకాలను నిలిపివేస్తారని ప్రజలను అమాయకులను చేసి ఓట్లను దండుకోవాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు గమనించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జిమ్మిక్కు మోసాలను గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి పేదల మీద చిత్తశుద్ధి ఉంటే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అడ్వాన్సుగా డబ్బులు వారి అకౌంట్లో జమ చేసి వారికి ఇళ్లను నిర్మించుకునే విధంగా చేయాలని తెలిపారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం, అడ్వకేట్ లక్ష్మణరావు,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ ఉన్నారు.

# నూతన కార్యవర్గాన్ని అభినందించిన శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్, జూన్22 (సిరిన్యూస్) :** పటాన్చెరు పట్టణం 113 డివిజన్ బండ్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్యాల జయమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు, అధ్యక్షుడిగా వడ్డే గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇతర గ్రామ నాయకులను సభ్యులుగా నియమించారు, నూతన కార్యవర్గాన్ని పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారిని అభినందించారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో కష్టపడి బండ్లగూడ గ్రామంలో రాబోవు కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలని, ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని తెలుసుకొని పరిష్కరించేలా చూడాల ని, పెద్ద సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువచ్చేలా కార్యచరణ రూపొందించుకోవాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**మనోహరాబాద్, జూన్ 22 (సిరి న్యూస్) :** విద్యుత్ షాక్ తగిలి గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరా ఇలా ఉన్నాయి. తూప్రాన్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన మర్రి రాములు 50 గత ఆరు సంవత్సరాల నుండి కాళ్ళకల్ గ్రామపంచాయతీలో ఎలక్ట్రిషన్ కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం గ్రామంలోని ఓ రైతు పొలంలో విద్యుత్ పనులు చేసేందుకు వెళ్లిన రాములు కు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో హుటా హుటిన తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే రాములు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు, ఆ గ్రామస్తులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేసినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

# రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

- **జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 22 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 వ ,తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 116.32. కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17 వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న74894 మంది రైతుల ఖాతాలలో రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని ఆయన వివరించారు. 21 వ తేదీలలో 6-9 ఎకరాల లోపు సాగు భూమి కలిగిన 15 769 మంది రైతుల ఖాతాలలో రూ. 57.37 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. 6 రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 3,28,648 మంది రైతుల ఖాతాలలో రూ.355.80 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

# సంగారెడ్డి టౌన్ 2- సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 22 (సిరి న్యూస్) :** సంగారెడ్డి టౌన్ 2-సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ సోమవారం రోజున చెట్లు కొమ్మలు తొలగించుటకు మరియు 11 కె.వి లైన్ మరమ్మత్తుల గురించి విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. సంగారెడ్డి టౌన్-1 ఫీడర్, ఉదయం 10:00 నిమిషాల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ నిలిపియేయు ప్రాంతాలు, శాంతినగర్, నటరాజ్ థియేటర్, ఐబి ఆపోజిట్ , రాజీవ్ పార్క్ ఏరియా, కల్వకుంట రోడ్, జమాల్ షరీఫ్, తదితర ప్రాంతాలలో విద్యుత్తు అంతరాయం కలుగుతుంది. కాలనీ వాసులు అందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించగలరు. ఏఈ ఆపరేషన్ సంగారెడ్డి టౌన్ 2, 08455-276443, 8712473168, 8712473150 వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గాహుకేలి చిత్ర ప్రీమియర్ షో

- **పాల్గొన్న పట్నం మాణిక్యం**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 22 (సిరి న్యూస్) :** హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లోని ఎస్ ఆర్ మూవీ జంక్షన్ నిర్మాణంలోని చింతల సతీష్ రాజ్ దర్శకత్వం వహించిన గాహుకేలి చిత్రాన్ని ఆదివారం ప్రసాద్ ల్యాబ్ లో ప్రీమియర్ షోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా, అమ్మ రాజశేఖర్ మాస్టర్, ప్రముఖ కమెడియన్ ఖాతాంబరి కిరణ్, పట్నం రవితేజ టిఆర్ఎస్ యువ నాయకులు, నిక్సన్ మాస్టర్ సినీ రాజకీయ నాయకులు వీక్షించి. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన సతీష్ రాజ్ పై ప్రశంసల జల్లులు కురిపించారు.




# ఎన్ వీ. హనుమంత్ రెడ్డికి సన్మానం



**గుమ్మడిదల రూరల్, జూన్ 22 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధి లోని వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎన్ వీ హనుమంత్ రెడ్డి ఎన్నికైనందునా హైదరాబాద్లోని ఆయన నివాసంలో సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఏం తులసిదాస్ ఎస్ మచ్చేందర్ ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ సంయుక్త కార్యదర్శి ఎండి గౌసోద్దీన్ కోశాధికారి బి వెంకటేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ రామకృష్ణ జి సంజీవ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాలతో సన్మానించరు తెలంగాణ నుండి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎన్ వి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు సారధ్యంలో వాలీబాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియాకు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాన్నని ఇదంతా రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు ప్రత్యేక చొరవతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు గుర్తు చేశారు వాలీబాల్ క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రీడాకారులను వెలికి తీసి రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎల్లవేళలా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముందుండి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందజేస్తామన్నారు.

# డబల్ ఇళ్లు ఉన్నోళ్లకేనా..?

**ఆందోల్, జూన్ 22 (సిరి న్యూస్) :** అందోల్ గ్రామంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ కేటాయింపులు నిరుపేదలకు కాకుండా కార్లు, ఆటోలు ఉన్నటువంటి ప్రజలకు ఇవ్వడం జరిగింది. వివిధ వృత్తులలో స్థిరంగా బలపడినటువంటి, వారే ఇతరులకు ఉపాధి చూపుతున్నటువంటి ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నటువంటి వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు, డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించడం జరిగింది. అందోల్ లోని అనాథ కుటుంబాలకు గుడిసెల్లో నివసించేటటువంటి వారికి లేదా వర్షం వచ్చినా గాలి ఈదుర్గాలను బలంగా వేచిన కొట్టుకుపోయే ఇల్లు గుడిసెలు ఉన్నటువంటి వారికి కాకుండా స్థానికేతరులకే ఇవ్వడం జరిగింది. స్థానికేతరులకు ముడుపులు తీసుకొని ఇవ్వడం జరిగింది. స్థానికంగా ఉన్నటువంటి యువజన సంఘాలు రాజకీయ పార్టీ కార్యకర్తలు నాయకులు డబల్ బెడ్ రూమ్లను పరిశీలించడానికి వెళ్ళినప్పుడు వెలుగులోనికి వచ్చిన సంచలన విషయం ఏమిటంటే ఆంధ్ర వాళ్లు, మార్వాడి వాళ్లు, బిహారి వాళ్లకు, డబల్ బెడ్ రూమ్ లు కేటాయించిన వాళ్లు అద్దెలకు ఇవ్వడం జరిగింది. దీన్నిబట్టి చూస్తే స్థానికంగా ఉన్నటువంటి పేద ప్రజల కంటే ఆంధ్ర ,మార్వాడి, బిహారి, ప్రజల మీదనే ప్రేమ ఎక్కువ అని అర్థమవుతుంది అవగతం అవుతుంది కూడా ఇది నిజం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనర్హులకు నిజమైనటువంటి లబ్ధిదారులకు కాకుండా డబల్ బెడ్ రూమ్లు కేటాయించడం జరిగింది. దీన్ని లోపాలు ప్రస్తుత స్థానిక నాయకత్వం గుర్తించి అధికారులు కూడా సరి చేస్తారేమో నన్న సమయం ఇప్పటివరకు ప్రజలు వేచి చూడడం జరిగింది. కానీ ఇప్పటికీ ఆ తప్పు ఆ విధంగానే ఉండిపోయింది. ఎప్పుడు వారిని అడిగిన ఈ విషయం, కోర్టు, పరిధిలో ఉంది, అని పదే పదే పదే చెప్పి తప్పించుకోవడమే తప్ప నిజమైన లబ్ధిదారునికి నిరుపేదకు డబల్ బెడ్ రూమ్ అందకపోవడం విడ్డూరంగా ఉంది. ఇది ఓ పేదవాడి కన్నీటి గాథ. అనాథ కుటుంబాలకు ఉమ్మడి కుటుంబాలలో ఇబ్బందులు ఉన్నవాళ్లకి తినడానికి తిండి లేనటువంటి వారికి కాకుండా బాత్ రూమ్ కాడ, గొర్ల కొటాల కాడ, గవిని కోటల కాడ, నిద్రపోయి కాలం గడుపుతున్న వారికి కాకుండా డబల్ బెడ్ రూమ్ కేటాయించడం అనాలోచిత చర్య విచిత్రమైన పోకడ అందోల్ ప్రజల యొక్క దీనఘాతకు నిదర్శనం ఇది.



## నిజంగా ఇల్లు లేని వారికి గుర్తించి డబుల్ బెడ్ రూమ్లో కేటాయించాలి

ఆందోల్ నియోజకవర్గం లో నిరుపేదలకు కాకుండా బడా బాబులకు కేటాయించిన ఇళ్లను కిరాయిలకు ఇచ్చుకున్న వారిని తొలగించి నిజమైన పేదలను నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇల్లు కేటాయించాలని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వానలు ఎక్కువగా ఉంటే పూరి గుడిసెలలో ఉండేవారు పొలాల కాడ ఆరుబయట నేరాలు వేసుకున వారిని ఆదుకొని నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించి అనర్హులను తొలగించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



# అమీన్పూర్ పెద్దచెరువును సందర్శించిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**అమీన్పూర్, జూన్ 22 (సిరిన్యూస్) :** అమీన్పూర్ పెద్దచెరువు ప్రాంతాన్ని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం సందర్శించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, కాలువల మూసివేత, వంటి పలు కాలనీల పరిస్థితులను ఆయన పరిశీలించారు. స్థానికులు తాము ఎన్నో రోజుల నుండి ఇబ్బంది పడుతున్న రోడ్డు సమస్యను శాసనమండలిలో ప్రస్తావించినందుకు కృతజ్ఞత తెలుపుతూ ప్రొఫెసర్ కోదండరామ్ ను సన్మానించారు. అనంతరం తమ సమస్యలను ఆయనకు వివరించారు. సరైన రహదారు లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, పైనున్న కాలనీలలో వర్షంనీరు నేరుగా మా కాలనీ వైపు వదిలేయడం వల్ల వరద ముప్పు నెలకొంటుందని పేర్కొన్నారు, పెద్ద చెరువులో పరిశ్రమల వ్యర్థ నీటిని మరియు వివిధ కాలనీల డ్రైనేజీ నీరును నేరుగా చెరువులో కలుపుతుండడం వలన ఇక్కడి పర్యావరణాన్ని దెబ్బతిస్తుందని కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుపుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ అమీన్ పూర్ చెరువు అరుదైన పక్షి జాతులకు నిలయంగా మారిందని దాని పునరుద్ధరణకు అందరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు, కాలనీవాసులు, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను, సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీజేఎస్ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి హనుమంతరెడ్డి, పార్టీ నాయకులు, కాలనీ అధ్యక్షులు చిరునామ సత్యనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.



# భూలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు



**నారాయణఖేడ్, జూన్ 22 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ వర్షాలు సమృద్ధిగా కురియాలంటూ మనూరు మండలం ఎల్గోయి, అతి మ్యాల్ గ్రామాలకు చెందిన చిన్న పెద్ద తారతమ్యం లేకుండా వెయ్యి మందికి పైగా ఆదివారం రైతులు, భాజా భజంత్రీతో మహిళలు తలలపై కలశాలు తులసి కోటలతో పాదయాత్ర చేస్తూ నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి, గ్రామంలో వెలసిన భూ లక్ష్మ , ఆలయానికి వందలాదిగా పాదయాత్రలో తరలి వచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని మొక్కుకోవడం కోసం పాదయాత్రగా వచ్చి పూజ చేసినట్లు ఆయన గ్రామాల రైతులు తెలిపారు గత 11 సంవత్సరాలుగా పాదయాత్ర కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఈ సంవత్సరం మృగశిర కార్తె ప్రవేశానికి ముందు వర్షాలు కురిసినప్పటికీ మృగశిర కార్తె అనంతరం వర్షాలు కురియకపోవడంతో విత్తిన విత్తనాలు మొలకెత్తడం లేదని దీంతో వరునుడి కరుణ కోసం ఈ పాదయాత్ర చేశామన్నారు. వారికి తుర్కపల్లి గ్రామ ప్రజలు రైతులు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఝరాసంగం, జూన్ 22 (సిరి న్యూస్) :** యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఏ ఎస్ఐ మల్లేశ్వర్ అన్నారు. ఆదివారం మండల పరిధి లోని ఎల్గోయి గ్రామంలో యాంటీడ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు,చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఈదమ్మ గుడినుంచి పంచాయతీ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండప్ప, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, భరత్ రెడ్డి, సత్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మంత్రివర్గంలో యాదవులకు చోటేది..?

- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్



**సిద్దిపేట జిల్లా, జూన్ 22 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు స్థానం కల్పించకపోవడం ఎంతో బాధాకర మని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని, అత్యంత జనాభా కలిగిన యాదవులకు మంత్రి వర్గంలో చోటు కల్పించకపోవడం సిగ్గుచేట న్నారు. కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు.. ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. ఈనెల ముప్పై న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరగబోయే యాదవుల ఆత్మ గౌరవ సభను పార్టీలు, సంఘాలకు అతీతంగా జయప్రదం చేయాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్, సిద్దిపేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్, యాదవ యువత జిల్లా అధ్యక్షులు బొల్లు రాము యాదవ్,యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కాటుక నర్సింలు యాదవ్, మామిండ్ల రాము యాదవ్ ,బొల్లు శ్రీనివాస్ యాదవ్,యాదవ జర్నలిస్ట్ నాయకులు బోయిని మధు యాదవ్ వివిధ పార్టీలు, సంఘాలకు సంబంధించిన నాయకులు హాజ రయ్యారు.

# వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

- ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్




**సిద్దిపేట జిల్లా,జూన్ 22 (సిరి న్యూస్)** వంతెన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాసి, ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో వంతెన నిర్మాణం కోసం సంవత్సరాలుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా రూ.రెండు కోట్ల ఎనభై లక్షల రూపాయలు మంజూరు కావడంతో వంతెన నిర్మాణం పనులు అసంపూర్తిగా 80 శాతం మాత్రమే పనులు జరిగి నేటి వరకు పూర్తికాకపోవడం, కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శన మని.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో బురదమయంగా మారి నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల నాయకుడు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి,మనేపల్లి కిష్టయ్య, ఎగుర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

# పేదల కోసమే వైద్య శిబిరం



**సిద్దిపేట జిల్లా, జూన్ 22 (సిరి న్యూస్)** పేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి తెలిపారు. కెల్విన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని డాక్టర్లతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధి నిపుణులు, ఎముకలు,కీళ్ల వైద్య నిపుణులు, జనరల్ సర్జన్, దంత వైద్య నిపుణులు తదిత రులు పాల్గొని అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందించా మని తెలిపారు. గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత పదకొండు సంవత్సరా లుగా అనేక రంగాల్లో ప్రత్యేకంగా విద్య, వైద్య రంగాలలో సేవలు అందిస్తున్నామని, భవిష్య త్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు హుస్నాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అంది స్తామని గవ్వ వంశీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో ట్రస్టు అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి, పలువురు డాక్టర్లు,వైద్య సిబ్బంది, నాయకులు ముంజ శ్రీనివాస్ గౌడ్, వేముల వీరస్వామి, అన్నాడి లక్ష్మారెడ్డి, కోనవేని బాలకిషన్, తిప్పర వేణి,భాస్కర్, పోలవేణి కుమారస్వామి, సుజిత్, చిగురు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# మత్తు.. జీవితాన్ని చేస్తుంది చిత్తు




**సిద్దిపేట జిల్లా, జూన్ 22 (సిరి న్యూస్)** యువత మత్తుకు బానిసై తమ జీవి తాలను చిత్తు చేసుకోవద్దని సిద్దిపేట పోలీసులు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రజలకు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. యువతకు ఎంతో బంగారు భవిష్యత్తు ఉందని, కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మత్తుకు అలవాటు పడి, గంజాయి అలవాటు చేసుకుని, జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేసి పంటకు నీరందిస్తాం

- దుబ్బాక కాంగ్రెస్ పార్టీనియెజికవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట జిల్లా, జూన్ 22 (సిరి న్యూస్)** మల్లన్నసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పెండింగ్ లొ ఉన్న పనులను పూర్తి చేసిన పంటలకు నీరు అందిస్తామని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఆదివారం సిద్దిపేట జిల్లా తోగుట లొ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఘనాపూర్,గుడికందుల, గోవర్ధనగిరి, వరదరాజు పల్లి,బస్వాపూర్ తిమ్మాపూర్,ఎల్లారెడ్డిపేట, పద్మనాంపల్లి,అందె,పెద్దమాసన్ పల్లి,గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. పై విషయమై స్పందించిన శ్రీనివాస్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.

# నూతన శివాలయానికి గడప పూజ

**నారాయణఖేడ్, జూన్ 22 (సిరి న్యూస్) :** నియోజకవర్గం మానూర్ మండలం దోసపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం గడప పూజలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి. గ్రామస్తులతో కలిసి ఆలయ కమిటీ అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలతో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీరదర్ దత్తు, లింగారెడ్డి పటేల్,అశోక్ డీలర్, వెంకట్రాంరెడ్డి, సంగప్ప. అజయ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.